# సాక్షి
# వైఎస్‌ఆర్ జిల్లా

మంగళవారం : 20 : మే : 2025






**గోపవరం ఉప సర్పంచ్ పదవి వైఎస్సార్‌సీపీకే**

ప్రతిష్టాత్మకంగా జరిగిన ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలో ఆ పదవి వైఎస్సార్‌సీపీకే దక్కింది. - 8లో



**జల్సాలకు అలవాటుపడి..**

జల్సాలకు అలవాటు పడి, అక్రమ ధనార్జన కోసం దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. - 8లో

గరిష్ఠం/కనిష్ఠం
34.8 /26.0

**వాతావరణం**

జిల్లాలో సోమవారం 26.0 - 34.8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.1 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
- కడప అగ్రికల్చర్

## న్యూస్‌రీల్

### అర్జీలకు త్వరగా పరిష్కారం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు

కడప సెవెన్‌రోడ్స్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన, నాణ్యమైన పరిష్కారం అందించాలని డీఆర్వో విశ్వేశ్వరనాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో ఆయన అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అనంతరం డీఆర్వో అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఓబులమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, సర్వే ల్యాండ్ అధికారి మురళికృష్ణ, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగంలో నియామకాలు

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లాకు చెందిన పలువురిని.. పార్టీ రాష్ట్ర దివ్యాంగుల విభాగ కమిటీలో వివిధ హోదాల్లో నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శిగా కడపకు చెందిన షేక్ జిలానీబాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులుగా జమ్మలమడుగుకు చెందిన సి.ఆంజనేయరెడ్డి, కడపకు చెందిన ఎం.సుమన్‌కుమార్‌రెడ్డిలను నియమించారు.

### జూన్ 5న ఏపీజీఈఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం



మాట్లాడుతున్న లక్ష్మీప్రసాద్

రాయచోటి జగదాంబసెంటర్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) రాష్ట్ర 3వ కౌన్సిల్ సమావేశం జూన్ 5న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. సోమవారం రాయచోటిలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయచోటి తాలూకా అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి సుజిత్ డాల్, కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షుడు వలి, సంయుక్త కార్యదర్శి రఘు, సభ్యులు శివనాయక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోకులం.. రుణపాశం

- పశుపోషణ కోసం షెడ్ల మంజూరు
- అప్పు చేసి నిర్మించుకున్న పాడి రైతులు
- నేతలు ఆర్భాటంగా ప్రారంభం
- ఆరు నెలలైనా అందని బిల్లులు
- ఆందోళన చెందుతున్న లబ్ధిదారులు





చాపాడులో నిర్మించిన గోకులం షెడ్డు

చాపాడు/కాశినాయన : అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపింది. చెప్పిందే తడవుగా గ్రామానికి ఒకటి చొప్పున.. అధికార పార్టీ వారే నిర్మించుకున్నారు. ఆరు నెలలైనా బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం రాయితీ ఇస్తుందని ముందుకు వచ్చి.. అప్పు చేసి నిర్మించుకున్న వారి ఆశలు అడియాసలయ్యాయి. షెడ్ల నిర్మాణానికి లక్షల రూపాయలు ఖర్చు చేశామని, బిల్లులు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికార పార్టీ వారికే మంజూరు**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం గోకులం పథకం పేరుతో పాడి రైతులకు పాడి, పశు పోషణషెడ్లు మంజూరు చేసింది. గతేడాది డిసెంబర్‌లో జిల్లా వ్యాప్తంగా 875 గోకులం షెడ్లు మంజూరు కాగా.. ప్రతి మండలానికి 25 చొప్పున విడుదల చేశారు. ఉపాధి ఏపీఓ, ఎంపీడీఓ, పశు సంవర్ధకశాఖ ఏడీ, పశు వైద్యాధికారి, వెలుగు ఏపీఎంలతో కూడిన కమిటీ లబ్దిదారులను ఎంపిక చేసింది. అయితే వీటిని పూర్తిగా అధికార పార్టీకి చెందిన వారికే మంజూరు చేశారు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. వారు నిర్మొహమాటంగా ఆయా నియోజకవర్గాల అధికార పార్టీ ఎమ్మెల్యేలు చెప్పిన వారికే మంజూరు చేశామని చెప్పడం గమనార్హం.

**420కి పైగా షెడ్ల నిర్మాణాలు పూర్తి**

గోకులం కింద 2 ఎనుముల షెడ్డుకు రూ.1.15 లక్షలు, 4 ఎనుముల షెడ్డుకు రూ.1.85 లక్షలు, 6 ఎనుముల షెడ్డుకు రూ.2.30 లక్షల చొప్పున నిధులు మంజూరవుతాయి. వీటిలో అధికంగా 6 ఎనుముల షెడ్లనే లబ్ధిదారులు నిర్మించుకున్నారు. ఇందులో రైతు 10 శాతం చెల్లించాల్సి ఉంది. ఇదే క్రమంలో గొర్రెలు, మేకల షెడ్లకు 20 ఉంటే రూ.1.30 లక్షలు, 50 ఉంటే రూ.2.30 లక్షలు విడుదల చేస్తారు. వీటికి రైతు వాటా 30 శాతం చెల్లించాల్సి ఉంది. గోకులం షెడ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను అక్టోబరు నెలలో మొదలుపెట్టి నవంబరు, డిసెంబరు నాటికి పూర్తి చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 420కి పైగా నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి.

**ఉపాధి హామీ పథకం ఏపీడీ ఏమన్నారంటే..**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పాడి రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లకు బిల్లులు అందకపోవడంపై ఉపాధి హామీ ఏపీడీ జె.సుబ్బారెడ్డిని వివరణ కోరగా.. ప్రభుత్వం ఇప్పటి వరకూ స్లాట్‌లను ఓపెన్ చేయలేదని, అవి ఓపెన్ అయినప్పుడు బిల్లులు పడతాయన్నారు. ఇప్పటి వరకూ పడలేదని, ఇకపై ఎప్పుడైనా పడొచ్చని తెలిపారు.

### అధికారులు ఒత్తిడి తీసుకువచ్చి.. నిర్మాణం చేయించి..

రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన గోకులం షెడ్లను ఉపాధి హామీ సిబ్బంది.. లబ్ధిదారులపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్మాణాలు పూర్తి చేయించారు. గోకులం షెడ్ల నిర్మాణంలో మూడు దశల్లో బిల్లులు లబ్ధిదారులకు అందాల్సి ఉంది. అయితే బిల్లులు పడకపోయినప్పటికీ నిర్మాణాలు పూర్తి చేయాలని, మూడు బిల్లులు ఒకేసారి పడతాయని చెప్పి పనులు పూర్తి చేయించారు. ఈ ఏడాది జనవరి 10, 12వ తేదీలలో షెడ్యూల్ ఏర్పాటు చేసి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మండల, గ్రామ స్థాయి నాయకులు అధికారులతో కలసి అట్టహాసంగా ప్రారంభించారు. వీటికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా రూ.30-40 కోట్ల వరకు బిల్లులు అందాల్సి ఉందని ఉపాధి హామీ పథకం అధికారులు చెబుతున్నారు. అధికారుల ఒత్తిడి వల్ల అప్పులు చేసి షెడ్లను నిర్మించుకున్నామని లబ్ధిదారులు చెబుతున్నారు.



ఖాజీపేట మండలం పుల్లూరులో గోకులం షెడ్డు ప్రారంభంలో అధికారులు, టీడీపీ నేతలు(ఫైల్)

# వేసవి వేళ.. చల్లటి జల్లు

- జిల్లాలో కురిసిన వర్షం
- దువ్వూరులో అత్యధికం
- ఎండ వేడిమి నుంచి ఉపశమనం



కడపలో కురుస్తున్న వర్షం

| మండలం | వర్షపాతం | మండలం | వర్షపాతం |
|---|---|---|---|
| దువ్వూరు | 15.8 | చాపాడు | 4.2 |
| ప్రొద్దుటూరు | 11.4 | కలసపాడు | 4.0 |
| కొండాపురం | 10.4 | వేముల | 3.8 |
| గోపవరం | 10.2 | ఎర్రగుంట్ల | 3.8 |
| బి.కోడూరు | 10.2 | కాశినాయన | 2.8 |
| బి.మఠం | 9.8 | సింహాద్రిపురం | 2.6 |
| అట్లూరు | 8.4 | సిద్దవటం | 2.4 |
| బద్వేలు | 7.4 | మైదుకూరు | 2.2 |
| రాజుపాళెం | 6.8 | జమ్మలమడుగు | 2.0 |
| చెన్నూరు | 6.4 | ఒంటిమిట్ట | 1.8 |
| ఖాజీపేట | 6.4 | పోరుమామిళ్ల | 1.8 |
| వేంపల్లి | 5.2 | సీకే దిన్నె | 1.2 |
| కడప | 4.8 | పులివెందుల | 1.2 |

కడప ఎడ్యుకేషన్ : జిల్లాలో నెల రోజులుగా ఎండల దెబ్బకు జనం గగ్గోలు పెడుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే భానుడు ప్రతాపాన్ని చూపడంతో.. బయటికి రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం చల్లబడి జనం కాసింత ఉపశమనం పొందుతున్నారు. రైతులు వేసవి దుక్కులు చేసుకునేందుకు ఈ వర్షాలు అనుకూలంగా ఉన్నాయి. జిల్లాలో సోమవారం కూడా వర్షం కురిసింది. అత్యధికంగా దువ్వూరులో 15.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## ప్రశాంతంగా ఏపీ ఈఏపీసెట్ పరీక్ష

కడప ఎడ్యుకేషన్ : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం జిల్లా వ్యాప్తంగా ఏపీ ఈఏపీసెట్ పరీక్ష సోమవారం ప్రారంభమైంది. మొదటి రోజు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి బైపీసీ విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. కడపలోని కేఎస్ఆర్ఎం, కేఎల్ఎం, కేఓఆర్ఎం, అన్నమాచార్య, శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల, ప్రొద్దుటూరు పరిధిలోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వాగ్దేవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం రెండు సెషన్స్‌లకు సంబంధించి 1719 మంది విద్యార్థులకు గాను 1584 మంది హాజరు కాగా 135 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 8 పరీక్షా కేంద్రాలకు గాను 92.15 శాతం హాజరు నమోదైంది.

**ప్రారంభమైన అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పది పరీక్షలు**

జిల్లా వ్యాప్తంగా పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు పరీక్షకు 956 మంది విద్యార్థులకు గాను 721 మంది హాజరు కాగా 235 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 పరీక్షా కేంద్రాలు, జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రాలలో సౌకర్యాలను పరిశీలించడంతోపాటు పరీక్ష నిర్వహణపై సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయిని డీఈఓ తెలిపారు.

## మినీ మహానాడుకు.. పొదుపు సంఘాల మహిళలను తరలించండి

**మెప్మా టీఈ మహాలక్ష్మి ఆడియో వైరల్**

ప్రొద్దుటూరు : తెలుగు దేశం పార్టీకి సంబంధించి ప్రొద్దుటూరులో నిర్వహిస్తున్న మినీ మహానాడును.. ప్రభుత్వ కార్యక్రమంగా అధికారులు భావిస్తున్నారు. మంగళవారం ఉదయం ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో జరిగే మినీ మహానాడుకు 3 వేల మంది పొదుపు సంఘాల మహిళలను తరలించాలని మున్సిపాలిటీకి చెందిన మెప్మా టీఈ మహాలక్ష్మి ఆర్పీలను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో 30 మంది ఆర్పీలు ఉండగా, ప్రతి ఆర్పీ వంద మందికి తగ్గకుండా మహిళలను మినీ మహానాడుకు తీసుకురావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా నిర్వహించే కార్యక్రమం కాబట్టి.. విజయవంతం చేయాలని చెప్పారు. ఇందుకు సంబంధించి మెప్మా టీఈ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆర్పీలతో పలు దఫాలుగా చర్చించారు. ఈ చర్చల ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో ఆమె సిబ్బందికి చేసిన ఆదేశాలు చర్చనీయాంశంగా మారాయి. ఇది ప్రభుత్వ కార్యక్రమమా.. పార్టీ కార్యక్రమమా అని ప్రజలు విస్తుపోయే పరిస్థితి ఏర్పడింది.



## సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాలో ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్‌రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగర సమీపంలోని పబ్బాపురం గ్రామ పరిధిలో జరిగే 'మహానాడు' కార్యక్రమంలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డీపీవో రాజ్యలక్ష్మి, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజు, పోలీసు, ఫైర్ ఆఫీసర్ ధర్మారావు, విద్యుత్, ఆర్అండ్‌బీ, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**ప్రజా సేవలపై మరింత దృష్టి**

ప్రభుత్వ పథకాలు, సేవల ప్రజాస్పందనలపై మరింత దృష్టి సారిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి స్టేట్ ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్, యోగాంధ్ర -2025 క్యాంపెయిన్, ప్రభుత్వ పథకాలు, సేవలపై ప్రజా స్పందనలు, జిల్లా సబ్ ఆర్డినేట్ కోర్టులలో టాయిలెట్స్ కాంప్లెక్స్ వంటి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా కలెక్టర్‌తోపాటు జేసీ అదితిసింగ్, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సీఎస్ వీసీలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పెద్దముడియం మండల సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి రెవెన్యూ భూముల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, ఆర్అండ్‌బీఎస్ ఈ.చంద్రశేఖర్, జిల్లా పర్యాటక అధికారి సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయం.. కడపకు వరం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత
- అదనపు భవనాలకు శంకుస్థాపన

కడప కల్చరల్ : విజ్ఞానదాయకమైన గొప్ప పుస్తక సంపదను కలిగిన బ్రౌన్ గ్రంథాలయం కడపకు వరమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్.సవిత అన్నారు. సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర ప్రాంగణంలో అదనపు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంతోపాటు శిలాఫలకం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ బ్రౌన్ గ్రంథాలయ నిర్మాణాన్ని నాటి సీఎం చంద్రబాబునాయుడు అధికారికంగా ప్రారంభించారని, త్వరలో నిర్మించనున్న భవనాలను కూడా ఆయనే ప్రారంభిస్తారని తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి (ఇన్‌చార్జి), సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం చైర్మన్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన భవనాలను ఆధునిక సదుపాయాలతో పాఠకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. గౌరవ అతిథి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సాయం మరింతగా అందేలా చూస్తామన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, ప్రజాప్రతినిధులు, అధికారులు

కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్‌చెరుకూరి, జేసీ అదితిసింగ్, సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, వైవీయూ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రఘునాథరెడ్డి, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్‌రెడ్డి, మెప్మా పీడీ కృష్ణకుమార్, వైవీయూ పాలక మండలి సభ్యులు, బోధన బోధనేతర సిబ్బంది, బ్రౌన్ కేంద్రం సిబ్బంది, గ్రంథాలయ అభిమానులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలి

కడప సెవెన్‌రోడ్స్ : నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుంచి.. ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని మంత్రి ఎస్.సవిత అన్నారు. కడప ఆర్ట్స్ కాలేజీ సమీపంలో 'స్టార్టప్ కడప ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెంటర్' నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి ఈ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో ఈ స్టార్ట్ అప్ హబ్‌ను ముందుకు తీసుకువెళ్తామన్నారు. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో రూ.10 కోట్ల అంచనా వ్యయంతో ఈ స్టార్ట్ అప్ సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు గాను స్థానిక షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ రూ.4 కోట్ల విరాళం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నిధుల రైలు వచ్చేసింది

- కడప-బెంగళూరు లైన్‌కు స్వల్పనిధులు
- రేణిగుంట-గుంతకల్ 3,4లైన్‌కు సర్వే



కడప-బెంగళూరు రైలుమార్గం

రాజంపేట : 2025-2026 బడ్జెట్ నుంచి విడదులైన నిధుల రైలు ఎట్టకేలకు వచ్చేసింది..బడ్జెట్ నిధుల కేటాయింపులకు సంబంధించి పింక్ బుక్ (కీ బడ్జెట్ డేటా)ఆలస్యంగా విడుదలైంది. దీనిని పరిశీలిస్తే బడ్జెట్‌లో ఉభయ వైఎస్సార్ జిల్లాకు పెద్దగా ఒరిగిందేమిలేదు. కొత్తలైన్లు, కొత్తరైళ్లు లేవు. పాడిందేపాటరా అన్న సామెత ఇప్పుడు విడుదలైన నిధులకు సరిగ్గా సరిపోతుందని రైల్వే నిపుణులు భావిస్తున్నారు .

- 255.4కిలోమీటర్ల దూరం కలిగిన కడప-బెంగళూరు రైల్వేలైన్ 2014లో ప్రారంభమైంది. యూపీఏ ప్రభుత్వంలో మంజూరైన రైలుమార్గానికి వ్యయం రూ.20వేలకోట్లు అంచనా వేశారు .2016-2017లో రూ.58కోట్లు, 2017-2018లో రూ.240కోట్లు. 2018-2019లో రూ.175 కోట్లు, 2022-2023లో రూ.289 కోట్లు-2023-2024లో రూ.10లక్షలు, 2025-2026లో ఈబీఆర్(ఎస్) కింద రూ.21లక్షలు కేటాయింపులు జరిగాయి. కడప-బెంగళూరు రైల్వేలైన్‌పై కేంద్ర ప్రభుత్వం స్పందన ఆశాజనకంగా లేదనేది నిధుల కేటాయింపులను బట్టి తెలుస్తోంది. అందువల్ల పనులు వేగం అందుకోలేకపోతున్నాయి. 14 ఏళ్లవుతున్నా ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బడ్జెట్‌లో రైల్వేలైన్‌కు రూ.185 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. గత టీడీపీ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన మేర నిధులు కేటాయించలేదు.

**ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకు..**

126 కిలోమీటర్ల దూరం కలిగిన ఎర్రగుంట్ల-నంద్యాల రైలుమార్గానికి ఈబీఆర్(ఎస్) కింద రూ.30.15 కోట్లు కేటాయించారు. 113 కిలోమీటర్ల దూరం కలిగిన కృష్ణపట్నం-ఓబులవారిపల్లె రైలుమార్గానికి డిపాజిట్(ఆర్‌వీఎన్) కింద 267 కోట్ల వ్యయం చేస్తున్నారు.

- 2020లో బడ్జెట్‌లో ముద్దనూరు-ముదిగుబ్బ అనే కొత్త లైన్ తెరపైకి రావడంతో పులివెందులకు రైలుకూత వినిపించేందుకు ఆశలు అప్పట్లో రేకెత్తించాయి. ఈ సారి బడ్జెట్‌లో 65 కిలోమీటర్ల దూరం ఉన్న ముద్దనూరు-ముదిగుబ్బ కొత్తలైన్ ఆర్ఈటీ సర్వే కింద రూ.16లక్షలు కేటాయించారు.
- 110 కిలో మీటర్ల దూరం ఉన్న ముద్దనూరు-పులివెందుల-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం లైన్‌కు రూ.2 కోట్లు ఫైనల్ లొకేషన్ సర్వేకు కేటాయించారు. రాష్ట్రంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు కలిగిన నియోజకవర్గ కేంద్రమైన పులివెందులలో రైలుకూత కోసం ఎన్నో ఏళ్లగా అక్కడి వాసులు ఎదురుచూస్తున్నారు. తమ ప్రాంత మీదుగా రైలుమార్గం వెళితే రైలుకూత వినివచ్చునన్న భావనలో ఉన్నారు.

**మొక్కుబడిగా నిధుల కేటాయింపు**

ఎన్డీఏ, యూపీఏ ప్రభుత్వంలో తెరపైకి వచ్చిన కొత్త లైన్ల సర్వేలకు ప్రతి బడ్జెట్‌లో మొక్కుబడిగా నిధులు కేటాయింపులు జరిగాయి. కంభం-ప్రొద్దుటూరు లైన్(142కి.మీ) రూ.10లక్షలు డిపాజిట్ చేశారు. సర్వేకు పరిమితమైన భాకారాపేట-గిద్దలూరు లైన్‌ను గాలికి వదిలేశారు.

**గుంతకల్-రేణిగుంటలైన్‌లో 3, 4 లైన్‌కు సర్వే**

గుంతకల్-రేణిగుంట మధ్య 3, 4 లైన్ నిర్మాణానికి రైల్వేబోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా బడ్జెట్‌లో సర్వేకు ఉపక్రమించింది. ఫైనల్ లోకేషన్ సర్వే కింద గుంతకల్-ఓబులవారిపల్లెకు(256 కి.మీ) రూ.5 కోట్ల కేటాయింపులు జరిగాయి. 56 కిలోమీటర్ల దూరం ఉన్న ఓబులవారిపల్లె- రేణిగుంటకు ఫైనల్ లోకేషన్ సర్వే కోసం రూ.1 కోటి వ్యయం చేయనుంది. ప్రస్తుతం డబుల్‌లైనులో రైళ్లు నడుస్తున్నాయి. 3,4 లైన్ల నిర్మాణం సకాలంలో పూర్తయితే రైళ్ల ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.



**కడప రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు నిధుల కేటాయిపు**

ఉభయవైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప రైల్వేస్టేషన్ ఆధునికీకరణకు రూ.18 కోట్ల కేటాయింపులు జరిగాయి. పార్శిల్ ఆఫీసు ఆధునికీకరణ చేయనున్నారు. ఓపెన్ వెయిటింగ్ హాల్‌తోపాటు , రూ.4 కోట్లతో ఎస్కలేటర్స్ సౌకర్యం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. అప్‌గ్రేడ్‌స్టేషన్ కింద పీలేరు, రాజంపేటలో స్టేషన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు జరిగాయి. గుత్తి-పుల్లంపేట రూ.18కోట్లతో 29 స్టేషన్లలో ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌సిస్టమ్ బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టారు.

**ప్లాట్‌ఫాంల పొడిగింపు**

గుంతకల్-రేణిగుంట మార్గంలో ప్లాట్‌ఫాంలను పొడిగించనున్నారు. రూ.3 కోట్లతో 24/26/ఎల్‌హెచ్‌బీ బోగీలకు అనుకూలంగా రాజంపేట, కోడూరు స్టేషన్లలో నిర్మితం చేయనున్నారు. ఇదే విధంగా ముద్దనూరులో రూ.3 కోట్లతో ప్లాట్‌ఫాం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

**గూడ్స్‌షెడ్ల అభివృద్ధి**

రైల్వేకోడూరులో గూడ్స్‌షెడ్‌ను రూ.11 కోట్లతో, ముద్దనూరు గూడ్స్‌షెడ్ రూ.13 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. శెట్టిగుంట, రాజంపేటలో ట్రాక్ మిషన్ సైడింగ్స్,రెస్టరూం తదితర సౌకర్యాల కోసం రూ.5 కోట్లు కేటాయించారు. రాజంపేట యార్డులోని సబ్‌వేకు రూ.5 కోట్ల కేటాయింపులు జరిగాయి.

## ముగ్గురిపైకి దూసుకొచ్చిన కారు

- ఒకరి దుర్మరణం
- మరో ఇద్దరికి గాయాలు


మృతి చెందిన బోయ రాజన్న

కొండాపురం: మండల పరిధిలోని తాళ్ల ప్రొద్దుటూరు గ్రామం అంకాలమ్మ గుడి సమీపంలో తాడిపత్రి- ముద్దనూరు జాతీయ రహదారిలో సోమవారం తెల్లవారుజామున నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిని కారు ఢీకొంది. ఈ ఘటనలో బోయ రాజన్న(64) అక్కడికక్కడే మృతి చెందినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు.. తాళ్లప్రొద్దుటూరు గ్రామంలోని అంకాలమ్మ దేవాలయంలో పుట్టువెంట్రుకల కార్యక్రమానికి వచ్చిన వ్యక్తులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రొద్దుటూరు మండలం ఖాదరాబాద్ గ్రామానికి చెందిన బోయ రాజన్న మృతి చెందగా ఓబులేసుకు కాలు విరిగిందన్నారు. చంద్రభాస్కర్‌రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జల్సాలకు అలవాటుపడి.. దారి దోపిడీలకు పాల్పడి..

- ముగ్గురు నిందితుల అరెస్టు
- నగలు, నగదు, బుల్లెట్ వాహనం స్వాధీనం
- నిందితులంతా చాపాడు మండల వాసులు
- విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు వెల్లడి

కడప అర్బన్ : జల్సాలకు అలవాటు పడి, అక్రమ ధనార్జన కోసం ఒంటరిగా ఉన్న మహిళల మెడలో బంగారు గొలుసులను లాక్కొని పోవడం, రోడ్డుపై వచ్చే వాహనాలను ఆపి వారిని కొట్టి డబ్బు, నగలు దోపిడీ చేయడం వంటి నేరాలకు పాల్పడిన ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు బంగారు చైన్లు(5 తులాలు), ఒక బుల్లెట్ మోటారు సైకిల్, ఒక కత్తి, 4 సెల్ ఫోన్లు, రూ.10200 నగదు కలిపి మొత్తం రూ.6,50,000 విలువ గల సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. కడప సబ్ డివిజన్ పరిధిలో కమలాపురం మెయిన్ రోడ్ వేదాస్ స్కూల్ దగ్గర సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, కమలాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ రోషన్ పర్యవేక్షణలో వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న, కమలాపురం ఎస్ఐ విద్యా సాగర్ తమ సిబ్బందితో కలిసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. చాపాడు మండలం, పల్లవోలు గ్రామానికి చెందిన చక్రకోళ్ల ప్రశాంత్ 13 కేసులలో నిందితుడిగా వున్నాడు. చాపాడు మండలం బద్రిపల్లెకు చెందిన పందిటి ఉదయ్ కుమార్ పండ్ల వ్యాపారం చేసుకుని జీవనం సాగించేవాడు. ఇతనిపై జిల్లాలో 10 కేసులున్నాయి. చాపాడు మండలం, పల్లవోలు గ్రామానికి చెందిన దుంపల వినోద్ కూలిపని చేసుకుని జీవనం సాగించేవాడు. ఇతను జిల్లాలో 23 కేసులలో నిందితుడిగా వున్నాడు. వీరు ముగ్గురు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు పొందేందుకు దోపిడీలను మార్గంగా ఎంచుకున్నారు. ఒంటరిగా ఉన్న మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కెళ్లడం, ఒంటరిగా బైకుపై వెళ్లే వారిని బెదిరించి వారి వద్ద నుంచి నగలు, నగదు దోపిడీ చేయడం లాంటి నేరాలకు పాల్పడేవారు. నేరాలు చేసేందుకు వీరు వాడుతున్న బుల్లెట్ మోటార్ బైకును తిరుపతిలోని కరకంబాడి రోడ్డులో డీ మార్ట్ వద్ద చోరీ చేసి తీసుకొచ్చారు. సోమవారం వారు ముగ్గురు నేరం చేసేందుకు మోటార్ బైకుపై వస్తుండగా కడప-కమలాపురం మార్గంలో పోలీసులు అరెస్టు చేశారు.


విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను తెలియజేస్తున్న కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు


రికవరీ చేసిన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు, నగదు

### నిందితుల నేరాల వివరాలు ఇలా..

- ఫిబ్రవరి 11న తేదీ వల్లూరు మండలం ఇ.కొత్తపల్లి గ్రామ సమీపంలో కాంతమ్మ అనే మహిళ మెడలో నుంచి 31.63 గ్రాముల పురి తిరిగిన బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు.
- మార్చి 3వ తేదీన తిరుపతి కరకంబాడి రోడ్‌లో ఉన్న డీమార్ట్ సూపర్ మార్కెట్ వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్‌ను చోరీ చేశారు.
- ఏప్రిల్ 5వ తేదీన కడప-కమలాపురం మెయిన్ రోడ్ మదీనా కాలేజీ వద్ద కడప వైపు నుంచి టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై పాల డబ్బాలను పెట్టుకొని వస్తున్న వ్యక్తిని బలవంతంగా ఆపి బెదిరించి అతని వద్ద నుంచి ఐదు వేల రూపాయలు దోచుకున్నారు.
- కమలాపురం మండలం కోగటం గ్రామ సమీపంలో పొలాల వద్ద ఒక మహిళ మెడలో ఉన్న 4.20 గ్రాముల సాదా బంగారు గొలుసును లాక్కెళ్లారు.
- వల్లూరు మండలం గోటూరు క్రాస్ దాటిన తరువాత ఓబాయపల్లి గ్రామ సమీపంలో ఆటోలోని వ్యక్తిని బయటికి లాగి అతని జేబులో ఉన్న 5200 రూపాయల నగదును బలవంతంగా లాక్కెళ్లారు.

ఈ కేసులలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు.

### పోలీసుల సూచనలు..

తల్లిదండ్రులకు దూరంగా హాస్టళ్లలో ఉండి చదువుకునే పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని డీఎస్పీ కోరారు. పిల్లల మీద శ్రద్ధ చూపకపోతే వారి బంగారు భవిష్యత్తు పాడు కావడమే కాకుండా అనుకున్న లక్ష్యాలను చేరుకోలేరన్నారు. మహిళలు బయటకు వచ్చే సందర్భంలో తాము ధరించిన ఆభరణాలు కనిపించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విలువైన వస్తువులు బ్యాంకు లాకర్‌లో పెట్టుకోవాలన్నారు. అనుమానితులు గ్రామ పరిసరాల్లో కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# గోపవరం ఎన్నికలో ప్రజాస్వామ్యం గెలిచింది

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


ఎన్నికైన ఉపసర్పంచ్ రాఘవేంద్రారెడ్డితోపాటు సర్పంచ్ మోషా, వార్డు సభ్యులను అభినందిస్తున్న రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : గోపవరం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ ఉప ఎన్నికలో ప్రజాస్వామ్యం గెలిచిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఉప సర్పంచ్ అభ్యర్థిగా బీరం రాఘవేంద్రారెడ్డి ఎన్నికైన అనంతరం సోమవారం తన స్వగృహంలో ఆయన విజయం సాధించిన అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచమల్లు మాట్లాడుతూ అనేక అవాంతరాల మధ్య, అభద్రత పరిస్థితుల నడుమ ఉప సర్పంచ్ ఎన్నిక ఎట్టకేలకు జరిగిందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అత్యంత ప్రశాంతంగా, సజావుగా ఎన్నిక జరిపించి ప్రజా స్వామ్యాన్ని గెలిపించారన్నారు. ఎన్నికలో విజయం సాధించడం కన్నా ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి చక్కగా విధులు నిర్వహించారన్నారు. ఎన్ని మార్లు ఓడినా, గెలిచినా ప్రజాస్వామ్యాన్ని గెలిపించడమే ముఖ్యమన్నారు. గతంలో జరిగిన పొరపాటును వరదరాజులరెడ్డి సరిదిద్దుకున్నారన్నారు. వాస్తవానికి మార్చి 27న జరిగిన ఎన్నికల్లోనే తాము గెలవాల్సి ఉందని, టీడీపీ వైఖరి వల్ల ఎన్నిక వాయిదా పడిందన్నారు. 20 మంది వార్డు సభ్యుల్లో తమ వైపు 14 మంది ఉన్నా అడ్డదారిన గెలవాలని టీడీపీ చేసిన ప్రయత్నాలు నెరవేరలేదన్నారు.

### వార్డు సభ్యులను స్ఫూర్తిగా తీసుకుంటాం

ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా చివరి వరకు తమ వెంట నడిచిన గోపవరం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లను తాము స్ఫూర్తిగా తీసుకుంటామని రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. డబ్బులు ఇస్తామని, ప్రలోభాలకు గురిచేయడంతోపాటు బెదిరించి భయపెట్టారన్నారు. ఏమి చేసినా తమ వార్డు సభ్యులు ఎదరొడ్డి నిలబడి చివరకు తమకు విజయాన్ని అందించారన్నారు. ఇది మా జెండా గొప్పతనమని తెలిపారు. వైఎస్సార్‌సీపీలో ఉండి పదవులు అనుభవించిన తర్వాత పార్టీని వీడిన రాజ్యసభ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామని, 2029 ఎన్నికల్లో తమ పార్టీ తప్పక గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# గోపవరం ఉప సర్పంచ్ పదవి వైఎస్సార్‌సీపీకే


ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న బీరం రాఘవేంద్రారెడ్డి

ప్రొద్దుటూరు రూరల్ : ప్రతిష్టాత్మకంగా జరిగిన ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలో ఆ పదవి వైఎస్సార్‌సీపీకే దక్కింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించారు. సర్పంచ్‌తో పాటు మొత్తం 20 మంది వార్డు మెంబర్లు ఉండగా వైఎస్సార్‌సీపీ తరఫున 14 మంది వార్డు మెంబర్లు హాజరయ్యారు. సర్పంచ్ మోషాతో పాటు సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఉపసర్పంచ్‌గా బీరం రాఘవేంద్రారెడ్డికి మద్దతు తెలిపి ఎన్నుకున్నారు. ఎన్నిక అనంతరం ఎన్నికల అధికారి రామచంద్రారెడ్డి ఉప సర్పంచ్ ఎన్నిక ధ్రువపత్రాన్ని బీరం రాఘవేంద్రారెడ్డికి అందించారు. డీఎస్పీ భావన ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీకి చెందిన వార్డు మెంబర్లు ఈ ఎన్నికకు గైర్హాజరయ్యారు.

### 8వ వార్డు అభ్యర్థి వైఎస్సార్‌సీపీకే మద్దతు

వైఎస్సార్‌సీపీ తరఫున విజయం సాధించిన 8వ వార్డు మెంబర్ గాయత్రి గతంలో టీడీపీలో చేరారు. మార్చి నెలలో ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించినప్పుడు కూడా ఆమె టీడీపీ తరఫునే ఉన్నారు. అనూహ్యంగా సోమవారం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో గాయత్రి వైఎస్సార్‌సీపీ ఉప సర్పంచ్ అభ్యర్థి బీరం రాఘవేంద్రారెడ్డికి మద్దతు తెలపడం విశేషం.

### సంబరాలు

అత్యంత ప్రతిష్టాత్మకంగా సోమవారం జరిగిన ప్రొద్దుటూరు మండలం గోపవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఇంటి వద్ద పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఒత్తిళ్లకు గురి చేసినా, ప్రలోభాలకు లొంగకుండా వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచిన వార్డు సభ్యులను అందరూ ప్రశంసిస్తున్నారు.

# ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయండి

జిల్లా ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్


ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్

కడప అర్బన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) కె. ప్రకాష్ బాబు, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

# ఓరియెంటేషన్ కార్యక్రమంపై అవగాహన


మాట్లాడుతున్న జడ్జి ఆసిఫా సుల్తానా

కడప అర్బన్ : మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ ఎల్. వెంకటేశ్వరరావు సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి సెక్రటరీ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సి.ఆసిఫా సుల్తానా కడపలోని న్యాయ సేవా సదన్‌లో సోమవారం 'నిరుపేద పిల్లల కోసం సతి ప్రచార పత్రం అమలు – ఆధార్ కోసం సర్వే, ట్రాకింగ్ మరియు సమగ్ర చేరికకు ప్రాప్యత' అనే అంశంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కమిటీ పేద పిల్లల అవసరాలను గుర్తించి వారికి న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనోజ్ హెగ్డే, డీఆర్‌ఓ ఎంవీ నాయుడు, రాయచోటి ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శ్రీలక్ష్మి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, పారా లీగల్ వలంటీర్లు, ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## అప్పు తీర్చమంటే బెదిరిస్తున్నారు

రాయచోటి టౌన్ : తమ వద్ద అప్పు తీసుకున్నారు.. ఇప్పుడు అడిగితే బెదిరిస్తున్నారంటూ మదనపల్లె పట్టణానికి చెందిన కొందరు మహిళలు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మదనపల్లె టౌన్ పరిధిలో సుజాత, సుంకర లావణ్య, పద్మప్రియ, గౌరి, నాగరత్న, నళిని, నాగమణి అనే మహిళలు తమవద్ద పలు దఫాలుగా రూ.3.5 కోట్లు అప్పుగా తీసుకున్నారని వారు తెలిపారు. తమ పిల్లలకు ఫీజులు కట్టాలని కొందరు ఇంటిలో అవసరం ఉందని మరి కొందరు ఇలా రకరకాల అవసరాల కోసం తమ దగ్గర అప్పు చేశారన్నారు. తమ డబ్బులు ఇవ్వాలని అడిగితే వారంతా ఒక గ్రూపుగా ఏర్పడి తమ ఇళ్ల వద్దకు వచ్చి దుర్భాషలాడటం, నానాయాగి చేయడం, గొడవకు దిగడం చేస్తున్నారని వాపోయారు. చేసేది లేక తాము కోర్టుకు వెళ్లామని చెప్పారు.

తమపై కోర్టుకు వెళతారా అంటూ మరింత రెచ్చిపోయి గొడవకు వస్తున్నారని తెలిపారు. వీరిలో సుజాత అనే మహిళపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, తాము ఫిర్యాదు చేసిన తరువాత విదేశాలకు వెళ్లేందుకు పాస్‌పోర్టు కూడా సిద్ధం చేసుకొందన్నారు. ఆమె పాస్‌పోర్టు రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో సుగుణ, భారతి, కుసుమ, శ్రీదేవి, అనూరాధ, సునీత, సరస్వతి తదితరులు ఉన్నారు.

---

ఇండియన్ బ్యాంక్ | Indian Bank | కడప బ్రాంచ్

20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప. ఫోన్ : 08562-241816

**విల్ ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ యొక్క విల్ ఫుల్ డిఫాల్టర్ (ఉద్దేశపూర్వక ఎగవేతదారు)గా వర్గీకరించే నిర్ణయమును / ఆమోదమును ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన**

దిగువ వారికి, తేది.06.05.2025

1) మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ (ఋణగ్రహీత), రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా : 8/188, షాప్ నెం.151/ఎ, ... కడప-516001.
2) షేక్ మహమ్మద్ నవీద్ (మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్, మేనేజింగ్ పార్టనర్) & (మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ యొక్క హామీదారు & తనఖాదారు), తండ్రి: శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001.
3) శ్రీమతి షేక్ మల్లికా షాహిన్, (మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ భాగస్వామి), భర్త : మొహమ్మద్ నవీద్ షేక్, 8/188-1 అల్మాస్‌పేట, కడప-516001
4) శ్రీమతి షేక్ ఫిరోజా షాహిన్ (మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ యొక్క పార్టనర్), భర్త: శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, 8/188-1, అల్మాస్‌పేట, కడప-516001.
5) మెస్సర్స్ ఎండిహెచ్ టివిఎస్ (ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ మహమ్మద్ నవీద్ షేక్) (మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ యొక్క హామీదారు & తనఖాదారు), 8/195, అల్మాస్‌పేట, కడప-516001.

మేడం / సర్,

మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ మా కడప బ్రాంచ్ నుండి ఋణసదుపాయాలు వినియోగించుకున్నారు. ఖాతా తేది.05.01.2025న NPAగా మారినది. తేది.15.04.2025 నాటికి పూర్తి బకాయి మొత్తం రూ.0.93 కోట్లు. [illegible] ... తేది.01-03-2025న పరిశీలించబడినది. ... M/s MDH TVS లను విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా వర్గీకరించుటకు షోకాజ్ నోటీసు (SCN) జారీ చేయుటకు ఆమోదించినది.

[illegible] ... M/s MDH TVS లకు తేది.13.03.2025 తేదీ గల లెటర్ ప్రకారం ... 21 రోజుల సమయం ... [illegible]

**SCN జారీ మరియు దాని ప్రతిస్పందన :**

తేది.01.03.2025 తేదీ గల WDIC ఆదేశం ప్రకారం, ... M/s MDH TVS లకు తేది.13.03.2025 తేదీ గల లెటర్ ప్రకారం షో కాజ్ నోటీసు (SCN) జారీ చేయబడింది. ... [illegible] ... WDIC కు పంపబడినది.

దిగువ తెలిపిన సభ్యులతో తేది.28-04-2025న విల్ ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ సమావేశం నిర్వహించబడినది.
1. శ్రీమతి మాయా నాగరాజన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఛైర్‌పర్సన్
2. శ్రీ రామ్ కుమార్ దాస్, చీఫ్ జనరల్ మేనేజర్, మెంబర్ మరియు
3. శ్రీ రాకేష్ సెహగల్, జనరల్ మేనేజర్, మెంబర్

ఋణగ్రహీత సంస్థ మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ మరియు దాని భాగస్వాములు & హామీదారులు ... M/s MDH TVS ... కడప బ్రాంచ్ ద్వారా తేది.13.03.2025 తేదీ గల ... షో కాజ్ నోటీసు (SCN) ను జారీ ... [illegible]

| విల్‌ఫుల్ డిఫాల్టర్స్ గా వర్గీకరించుటకు కారణం | విల్‌ఫుల్ డిఫాల్టర్స్ గా వర్గీకరించుటకు ఋణగ్రహీత / ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) / హామీదారు(లు) ద్వారా ... విల్‌ఫుల్ డిఫాల్ట్ యొక్క సాక్ష్యాలు (రూ.కోట్లలో) | | | | ఋణగ్రహీత కంపెనీ, దాని ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) మరియు హామీదారు(లు) ద్వారా సబ్‌మిషన్స్ | కారణాలతో సబ్‌మిషన్స్ అంగీకార యోగ్యమైనవి / అంగీకారయోగ్యం కావు |
|---|---|---|---|---|---|---|
| చెల్లించుటకు సామర్థ్యం ఉన్నప్పటికీ చెల్లించుటకు ఇష్టం లేదు. | CA సర్టిఫైడ్ నెట్‌వర్త్ మరియు శాంక్షన్ లెటర్ ప్రకారం భాగస్వాములు & హామీదారుల నెట్‌వర్త్ | | | | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం అందలేదు. | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం అందనందున షో కాజ్ నోటీసులో తెలిపిన ఆరోపణలను అంగీకరించినట్లు అయినది. |
| | పేరు | హోదా | నికర విలువ | తేది.నాటికి | | |
| | ఎమ్‌డి నవీద్ షేక్ | పార్టనర్ / హామీదారు | 176.08 | 08.09.2023 | | |
| | శ్రీమతి షేక్ మల్లిక | పార్టనర్ / హామీదారు | 30.47 | 08.09.2023 | | |
| | శ్రీమతి ఫిరోజా షాహిన్ | పార్టనర్ / హామీదారు | 6.55 | 08.09.2023 | | |
| | M/s MDH TVS | కార్పొరేట్ హామీదారు | 1.10 | 12.05.2023 | | |
| | | మొత్తం | 128.37 | | | |
| | పై వారి ప్రకారం భాగస్వాములు & హామీదారుల బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించుటకు సామర్థ్యం ఉన్నప్పటికీ బ్యాంక్ బకాయిలను వారు ఉద్దేశపూర్వకంగానే తిరిగి చెల్లించలేదు స్పష్టమవుతుంది. | | | | | |

ఆ తరువాత, రికార్డుల నిశిత పరిశీలనలు చేసిన మీదట, విల్‌ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారు ... ఋణగ్రహీత సంస్థ మెస్సర్స్ షేక్ అబ్దుల్ సత్తార్ మరియు దాని భాగస్వాములు & హామీదారులు ఎమ్‌డి. నవీద్ షేక్, శ్రీమతి షేక్ మల్లిక, శ్రీమతి ఫిరోజా షాహిన్ మరియు దాని కార్పొరేట్ హామీదారు M/s MDH TVS లను ప్రకటించుట కొరకు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పైన తెలిపిన దాని దృష్ట్యా "విల్‌ఫుల్ డిఫాల్టర్"గా మీ అందరినీ వర్గీకరించుటకు WDIC సమక్షంలో ఒక ప్రతిపాదన ... WDRC ద్వారా ... RBI ... [illegible] ... M/s MDH TVS ... WDRC ... [illegible]

[illegible]

---

ఇండియన్ బ్యాంక్ | Indian Bank | కడప బ్రాంచ్

20/918, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప. ఫోన్ : 08562-241816

**విల్ ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ యొక్క విల్ ఫుల్ డిఫాల్టర్ (ఉద్దేశపూర్వక ఎగవేతదారు)గా వర్గీకరించే నిర్ణయమును / ఆమోదమును ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన**

దిగువ వారికి, తేది.06.05.2025

1) మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఋణగ్రహీత), రిజిస్టర్డ్ కార్యాలయ చిరునామా : 8/164, అల్మాస్‌పేట్, కడప-516001.
2) శ్రీమతి షేక్ నవైలా మహీన్ (ఋణగ్రహీత), (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్), తండ్రి: షేక్ మహ్మద్ నవీద్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
3) శ్రీమతి షేక్ నవైలా మెహక్, (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్), తండ్రి: షేక్ మహ్మద్ నవీద్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
4) షేక్ మహ్మద్ నవీద్ (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క హామీదారు & తనఖాదారు), తండ్రి: షేక్ అబ్దుల్ సత్తార్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
5) శ్రీ పిల్లర్ సైఫుద్దీన్ (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హామీదారు), తండ్రి: పిల్లర్ మహబూబ్ పీరా, 2-17-1, కరీమ్ బాగ్, ... కర్నూలు-518124.
6) శ్రీమతి ఫరీనా బేగం (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హామీదారు), భర్త: పిల్లర్ సైఫుద్దీన్, 2-17-1, కరీమ్ బాగ్, ... కర్నూలు-518124.
7) మెస్సర్స్ MDH TVS (మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న మహ్మద్ నవీద్ షేక్), (మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హామీదారు & తనఖాదారు), 8/195, అల్మాస్‌పేట్, కడప-516001.

మేడం / సర్,

మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మా కడప బ్రాంచ్ నుండి ఋణసదుపాయాలు వినియోగించుకున్నారు. ఖాతా తేది.18.12.2024న NPAగా మారినది. తేది.15.04.2025 నాటికి పూర్తి బకాయి మొత్తం రూ.8.40 కోట్లు. ... విల్‌ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ (WDIC) RBI గైడ్‌లైన్స్ ... 2024లో ... తేది.01-03-2025న పరిశీలించబడినది. ... [illegible] ... M/s MDH TVS (కార్పొరేట్ హామీదారు) లను విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా వర్గీకరించుటకు షోకాజ్ నోటీసు (SCN) జారీ చేయుటకు ఆమోదించినది.

[illegible] ... M/s MDH TVS (కార్పొరేట్ హామీదారు) లకు తేది.13.03.2025 తేదీ గల లెటర్ ప్రకారం ... 21 రోజుల ... [illegible]

**SCN జారీ మరియు దాని ప్రతిస్పందన :**

తేది.01.03.2025 తేదీ గల WDIC ఆదేశం ప్రకారం, ... M/s MDH TVS (కార్పొరేట్ హామీదారు) లకు తేది.13.03.2025 తేదీ గల లెటర్ ప్రకారం షో కాజ్ నోటీసు (SCN) జారీ చేయబడింది. ... సాక్షి, వైయస్‌ఆర్ జిల్లా, సాక్షి నంద్యాల జిల్లా మరియు ది హిందూ ఎడిషన్‌లలో తేది.26-03-2025న ప్రచురించబడినది. ... [illegible] ... WDIC కు పంపబడినది.

దిగువ తెలిపిన సభ్యులతో తేది.28-04-2025న విల్ ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ సమావేశం నిర్వహించబడినది.
1. శ్రీమతి మాయా నాగరాజన్, చీఫ్ జనరల్ మేనేజర్, ఛైర్‌పర్సన్
2. శ్రీ రామ్ కుమార్ దాస్, చీఫ్ జనరల్ మేనేజర్, మెంబర్ మరియు
3. శ్రీ రాకేష్ సెహగల్, జనరల్ మేనేజర్, మెంబర్

ఋణగ్రహీత సంస్థ మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ... M/s MDH TVS ... కడప బ్రాంచ్ ద్వారా తేది.13.03.2025 తేదీ గల ... షో కాజ్ నోటీసు (SCN) ... [illegible]

| విల్‌ఫుల్ డిఫాల్టర్స్ గా వర్గీకరించుటకు కారణం | విల్‌ఫుల్ డిఫాల్టర్స్ గా వర్గీకరించుటకు ఋణగ్రహీత / ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) / హామీదారు(లు) ద్వారా ... విల్‌ఫుల్ డిఫాల్ట్ యొక్క సాక్ష్యాలు | | | | ఋణగ్రహీత కంపెనీ, దాని ప్రమోటర్(లు) / డైరెక్టర్(లు) మరియు హామీదారు(లు) ద్వారా సబ్‌మిషన్స్ | కారణాలతో సబ్‌మిషన్స్ అంగీకార యోగ్యమైనవి / అంగీకారయోగ్యం కావు |
|---|---|---|---|---|---|---|
| చెల్లించుటకు సామర్థ్యం ఉన్నప్పటికీ చెల్లించుటకు ఇష్టం లేదు. | CA సర్టిఫైడ్ నెట్‌వర్త్ మరియు శాంక్షన్ లెటర్ ప్రకారం భాగస్వాములు & హామీదారుల నెట్‌వర్త్ (రూ.కోట్లలో) | | | | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం అందలేదు. | ఋణగ్రహీత నుండి ఎటువంటి సమాధానం అందనందున షో కాజ్ నోటీసులో తెలిపిన ఆరోపణలను అంగీకరించినట్లు అయినది. |
| | పేరు | హోదా | నికర విలువ | తేది.నాటికి | | |
| | శ్రీమతి నవైలా మహీన్ షేక్ | డైరెక్టర్ | 0.88 | 30.09.2024 | | |
| | శ్రీమతి షేక్ నవైలా మెహక్ | డైరెక్టర్ | 0.70 | 30.09.2024 | | |
| | శ్రీ సైఫుద్దీన్ పిల్లర్ | హామీదారు | 3.84 | 12.06.2023 | | |
| | మతి ఫరీనా బేగం | హామీదారు | 4.31 | 12.06.2023 | | |
| | శ్రీమతి నవీద్ షేక్ | హామీదారు | 117.94 | 22.02.2024 | | |
| | M/s MDH TVS | కార్పొరేట్ హామీదారు | 1.10 | 12.06.2023 | | |
| | | మొత్తం | 128.37 | | | |
| | పై వారి ప్రకారం భాగస్వాములు & హామీదారుల బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించుటకు సామర్థ్యం ఉన్నప్పటికీ బ్యాంక్ బకాయిలను వారు ఉద్దేశపూర్వకంగానే తిరిగి చెల్లించలేదని స్పష్టమవుతుంది. | | | | | |
| నిధుల పక్కదారి | నిధుల మళ్లింపు ఏప్రిల్ 2024 నుంచి ఆగస్ట్ 2024 వరకు కంపెనీ వారి జీఎస్‌టీ రిటర్న్‌ల ప్రకారం, రూ.16.87 కోట్ల మేరకు విక్రయాలు జరిగినా ... బ్యాంకు అకౌంట్‌లో మొత్తం పర్నోవరు రూ.0.52 కోట్లు మాత్రమే. ... నిధులను మళ్లించింది అనేది స్పష్టం. | | | | | |
| నిధులను స్వాహా చేయడం | ... తేది.13.09.2024 ప్రకారం ... రూ.3.17 కోట్లు మరియు బుక్ డెట్స్ రూ.3.31 కోట్లు. ... 1. కడప స్టోర్ 09.12.2024 న 2. నెల్లూరు స్టోర్ 13.12.2024 న 3. కడప స్టోర్ 18.12.2024 న 4. చిత్తూరు స్టోర్ 09.12.2024 న మరియు 5. ప్రొద్దుటూరు స్టోర్ 27.11.2024 న ... అకౌంట్ 7517180921 లో 31.10.2024 నుండి ... 01.02.2025 వరకు క్రెడిట్ పర్నోవర్ శూన్యం. ... [illegible] | | | | | |

ఆ తరువాత, రికార్డుల నిశిత పరిశీలనలు చేసిన మీదట, విల్‌ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ వారు ... మెస్సర్స్ MDH పీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ... M/s MDH TVS (కార్పొరేట్ హామీదారు) లను ప్రకటించుట కొరకు ఏకగ్రీవంగా ఆమోదించారు.

పైన తెలిపిన దాని దృష్ట్యా "విల్‌ఫుల్ డిఫాల్టర్"గా మీ అందరినీ వర్గీకరించుటకు WDIC సమక్షంలో ఒక ప్రతిపాదన ... WDRC ... RBI ... M/s MDH TVS (కార్పొరేట్ హామీదారు) వారికి స్వయంగా వివరించుకునే ఒక అవకాశాన్ని WDRC కల్పిస్తోంది.

[illegible] ... 15 రోజుల కాలంలోగా బ్యాంక్ యొక్క విల్‌ఫుల్ డిఫాల్టర్ రివ్యూ కమిటీ (WDRC) ... RBI, సిబిల్ మరియు ఇతర క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా మీ పేరు ... [illegible]

ఈ సమాచారం బ్యాంక్ యొక్క విల్‌ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ ఆమోదంతో జారీ చేయబడినది.

ఆయుష్ కుమార్, చీఫ్ మేనేజర్ ఆథరైజ్డ్ ఆఫీసర్
విల్‌ఫుల్ డిఫాల్టర్ ఐడెంటిఫికేషన్ కమిటీ (WDRC) తరఫున